India Media Monitor

# Good opportunity for interested

Andhra Jyothy
**Date: 17/12/2013 | Edition: Hyderabad | Page: 8 | Source: Bureau | Clip size (cm): W: 26 H: 11**
Clip: 1 of 1

# ఔత్సాహికులకు అరుదైన అవకాశం

## హైదరాబాద్‌లో టై జాతీయ సదస్సు

## తరలివస్తున్న వ్యాపార, ఇన్వెస్ట్‌మెంట్ రంగాల దిగ్గజాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఏర్పాటైన అతిపెద్ద బిజినెస్ నెట్‌వర్క్ సంస్థ ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్ (టై) హైదరాబాద్‌లో తొలిసారిగా జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తోంది. ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు జరిగే టై ఎంటర్‌ప్రెన్యూరల్ సమ్మిట్ 2013 (టెస్) వందలాది మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, పెద్ద సంఖ్యలో ఏంజెల్ ఇన్వెస్టర్లు, వెంచర్ క్యాపిటలిస్టులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలు పాల్గొంటున్నాయి. టై హైదరాబాద్ చాప్టర్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ భారీ సదస్సులో ప్రముఖ పారిశ్రామికవేత్తలు గ్రంధి మల్లికార్జునరావు, డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి, మైహోమ్ గ్రూప్ రామేశ్వరరావు, సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్ శ్రీనిరాజు, టై వ్యవస్థాపకుడు ఎజె పటేల్‌తో సహా పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారు. ఈ సదస్సు నేపథ్యం, ముఖ్య అంశాలు, ఈ సదస్సు నుంచి ఆశిస్తున్న ప్రయోజనాలు వగైరా అంశాలపై టై హైదరాబాద్ చాప్టర్ సభ్యుడు, సదస్సు కన్వీనర్ అనంత్‌రావు 'ఆంధ్రజ్యోతి బిజినెస్'తో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు...

### హైదరాబాద్‌లో తొలిసారి..

ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన ఉన్న టైకి వివిధ దేశాల్లో 63 చాప్టర్స్ ఉన్నాయి. భారత్‌లోనే 17 చాప్టర్స్ ఉన్నాయి. ఏటా జూన్‌లో అమెరికా ఒక అంతర్జాతీయ సదస్సు, నవంబర్-డిసెంబర్‌లో భారత్‌లో ఆసియా-పసిఫిక్ స్థాయి సదస్సు నిర్వహిస్తుంటారు. ఆసియా స్థాయిలో జరిగే ఈ పెద్ద ఈవెంట్ హైదరాబాద్‌లో జరగడం ఇదే ప్రథమం. దేశవ్యాప్తంగా ఉన్న 100 వెంచర్ కాపిటల్ సంస్థల్లో 50 సంస్థలు ఈ సదస్సులో పాల్గొంటున్నాయి. 1200 సంస్థలు హాజరవుతున్నాయి. ఇందులో అత్యధిక భాగం కంపెనీలు భారత్‌కు చెందినవే అయినా ఆసియా, పసిఫిక్ నుంచి కూడా పెద్ద సంఖ్యలోనే కంపెనీలు హాజరవుతున్నాయి.

### ఎవరికోసం...

టై ప్రాథమికంగా ఎంటర్‌ప్రెన్యూర్స్, ప్రొఫెషనల్స్‌కు సంబంధించిన నెట్‌వర్కింగ్ సంస్థ. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం. అందుకు అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేయడం సంస్థ లక్ష్యాలు. పరిశ్రమ, వ్యాపారం స్థాపించాలంటే ఉత్పత్తి లేదా సర్వీసులకు సంబంధించిన ఐడియా, ఇన్వెస్ట్‌మెంట్, మార్కెట్.. ఈ మూడు ముఖ్యమైన అంశాలు. మంచి ఐడియా ఉన్నా ఇన్వెస్ట్‌మెంట్, మార్కెటింగ్ సమస్యలుగా మారొచ్చు. ఈ సమస్యలనే టై అడ్రస్ చేస్తుంది. వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో అపారమైన అనుభవం ఉన్నవారు, క్రీడలతో సహా భిన్నరంగాల్లో టీమ్‌గా లేక వ్యక్తిగతంగా విజయశిఖరాలను అధిరోహించినవారు... తమ నైపుణ్యాన్ని, అనుభవాలను ఈ సదస్సులో పంచుకుంటారు. ఇది బి స్కూల్స్‌లో దొరికే జ్ఞానం కాదు. కంపెనీ ఎలా ప్రారంభించాలి, దాన్ని ఎలా విజయవంతంగా నడిపించాలి, వ్యాపార వ్యూహాలు ఎలా ఉండాలి, ఇన్వెస్టర్లను ఎలా కన్విన్స్ చేయాలి, నిధులు ఎలా సమీకరించాలి, విస్తరణ ఎలా చేపట్టాలి, సంస్థను సీమాంతరాలకు ఎలా విస్తరించాలి... ఈ అంశాలపై ఔత్సాహికులకు అవగాహనను సదస్సు కల్పిస్తుంది. పరిశ్రమ ఏర్పాటు ఆలోచనతో ఉన్నవారికే కాకుండా పరిశ్రమలను నిర్వహిస్తూ వాటిని మరో అంతరం పైకి తీసుకువెళ్లే లక్ష్యంతో ఉన్నవారికి ఈ సదస్సు గొప్ప అవకాశం.

### ఏ విభాగాల్లో....

ఈ సదస్సు సందర్భంగా మొత్తం ఐదు వర్క్‌షాప్‌లు నిర్వహిస్తున్నాం. హెల్త్‌కేర్, టెక్నాలజీ, స్కిల్ డెవలప్‌మెంట్, సోషల్ వెంచర్స్, అగ్రి, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ ప్రాజెక్టులు ముఖ్యంగా డిఫెన్స్ ప్రాజెక్టుల్లో వ్యాపార అవకాశాలపై ప్రత్యేకంగా చర్చా గోష్ఠులను నిర్వహిస్తున్నాం.



అనంత్‌రావు

### గ్లోబల్ మ్యాప్‌లో హైదరాబాద్...

ఈ సదస్సు కారణంగా ఇన్వెస్ట్‌మెంట్లకు అనువైన కేంద్రంగా హైదరాబాద్ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందని భావిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా టై ద్వారా లబ్ధిపొందిన కంపెనీలు కనీసం 3000 వరకు ఉంటాయి.

హైదరాబాద్‌లో గత మూడేళ్ల కాలంలో కనీసం 40-50 కంపెనీలకు టై నెట్‌వర్క్ ద్వారా ఫండింగ్, మార్గదర్శనం అందింది. ఈ సారి సదస్సులో కూడా హైదరాబాద్ నుంచి 400 కంపెనీల వరకు పాల్గొంటున్నాయి. విజయవాడ, విశాఖ, గుంటూరు, వరంగల్.. వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోని ఎంటర్‌ప్రెన్యూర్స్ కూడా ఈ అవకాశం వినియోగించుకుంటే మా లక్ష్యం ఫలించినట్టే.